# దేశభక్తి గేయాలు



# దేశభక్తి గేయాలు

సంకలనం :

**మువ్వల సుబ్బరామయ్య**

జయంతి పబ్లికేషన్స్
కారల్‌మార్క్స్ రోడ్, విజయవాడ - 520 002.

# DESABHAKTHI GEYAALU

Collection By :
**MUVVALA SUBBA RAMAIAH**

**JAYANTHI PUBLICATIONS**
KARL MARX ROAD
VIJAYAWADA - 520 002.
Ph : **0866-2577828**
Mobile : **8978261496**

First Edition :
**2012**

PRICE : **₹ 45-00**

DTP :
**SRI SRINIVASA GRAPHICS**
VIJAYAWADA.
Ph : 9440397989

Printers :
**NAGENDRA ENTERPRISES**
VIJAYAWADA - 520 002.
Ph : **0866 - 2442001.**

# వందేమాతరమ్

- బంకించంద్ర ఛటర్జీ

వందేమాతరమ్ వందేమాతరమ్
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం–మాతరం ॥వందే మాతరమ్॥
శుభ్రజ్యోత్స్నా - పులకిత యామినీం
పుల్లకుసుమిత - ధ్రుమదళ శోభినీం
సుహాసినీం - సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరమ్ ॥వందే మాతరమ్॥

త్రింశత్కోటి కంఠ కలకల నినాద కరాళే
ద్విత్రింశత్కోటి భుజైర్ధృత ఖరకరవాలే
కే బోలే మా తుమి అబలే
బహుబలధారిణీం - నమామి తారిణీం
రిపుదళ వారిణీం - మాతరమ్ ॥వందే మాతరమ్॥

తుమి విద్యా తుమి ధర్మ
తుమి హృది తుమి మర్మ తుమి ప్రాణ శరీరే
బహుతే తుమి మా శక్తి–హృదయే తుమి మా భక్తి
తుమారీ ప్రతిమా గఢి–మందిరే మందిరే ॥ వందే మాతరమ్॥

తుమీ దుర్గా దళప్రహరణ ధారణీ
కమలా కమలదళ విహారిణీ
వాణీ విద్యాదాయినీ - నమామి త్వాం
కమలాం–అమలాం–అతులాం మాతరమ్ ॥వందే మాతరమ్॥

శ్యామలాం - సరళాం–సుస్మితాం
భూషితాం–ధరణీం–భరణీం మాతరమ్ ॥వందే మాతరమ్॥
వందే మాతరమ్.

# జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జన గణ మన అధినాయక జయహే!
భారత–భాగ్యవిధాతా,
పంజాబ సింధు గుజరాత మరాఠా
ద్రావిడ ఉత్కళ వంగా,
వింధ్య, హిమాచల,యమునా, గంగా
ఉచ్ఛల జలధి తరంగా,
తవ శుభ నామే జాగే
తవ శుభ ఆశిష మాఁగే
గాహే తవ జయ గాథా.
జన గణ మంగళ దాయక జయహే!
భారత–భాగ్యవిధాతా,
జయహే! జయహే! జయహే!
జయ! జయ! జయహే॥

# దేశభక్తి

– మహాకవి గురజాడ అప్పారావు

దేశమును ప్రేమించు మన్నా
మంచి అన్నది పెంచుమన్నా
వట్టిమాటలు కట్టి పెట్టోయ్
గట్టి మేల్ తల పెట్టవోయ్!

పాడి పంటలు పొంగిపొర్లే
దారిలో నువు పాటు పడవోయ్
తిండి కలిగితే కండ కలదోయ్
కండ గలవాడేను మనిషోయ్!

ఈసురోమని మనుషులుంటే
దేశ మేగతి బాగుపడునోయ్
జల్దుకొని కళలెల్ల నేర్చుకు
దేశి సరుకులు నించవోయ్!

అన్ని దేశాల్ క్రమ్మవలెనోయ్
దేశిసరుకుల నమ్మవలెనోయ్
డబ్బు తేలేనట్టి నరులకు
కీర్తి సందప లబ్బునోయ్!

వెనక చూసిన కార్యమేమోయ్
మంచి గతమున కొంచెమేనోయ్
మందగించక ముందు అడుగేయ్
వెనక పడితే వెనకేనోయ్!

పూను స్పర్ధను విద్యలందే
వైరములు వాణిజ్యమందే
వ్యర్థ కలహం పెంచబోకోయ్
కత్తి వైరం కాల్చవోయ్!

దేశాభిమానము నాకు కద్దని
వట్టి గొప్పలు చెప్పుకోకోయ్
పూని యేదైనాను వొక మేల్!
కూర్చి జనులకు చూపవోయ్

ఓర్వలేమి పిశాచి దేశం
మూలుగులు పీల్చేసెనోయ్
ఒరుల మేలుకు సంతసిస్తూ
ఐకమత్యం నేర్చవోయ్!

పరుల కలిమికి పొర్లి యేడ్చే
పాపి కెక్కడ సుఖం కద్దోయ్
ఒకరి మేల్ తన మేలనెంచే
నేర్పరికి మేల్ కొల్లలోయ్!

స్వంత లాభం కొంత మానుకు
పొరుగువాడికి తోడుపడవోయ్
దేశమంటే మట్టికాదోయ్!
దేశమంటే మనుషులోయ్!

చెట్టపట్టాల్ పట్టుకుని
దేశస్థులంతా నడవవలెనోయ్
అన్నదమ్ముల వలెను జాతులు
మతములన్నీ మెలగవలెనోయ్!

మతం వేరైతేను యేమోయ్ ?
మనసు లొకటై మనుషులుంటే
జాతియన్నది లేచి పెరిగీ
లోకమున రాణించునోయ్!

దేశ మనియెడి దొడ్డవృక్షం
ప్రేమలను పూలెత్తవలెనోయ్
నరుల చెమటను తడిసి మూలం
ధనం పంటలు పండవలెనోయ్!

ఆకులందున అణగి మణిగీ
కవిత కోవిల పలకవలె నోయ్
పలుకులను విని దేశమం దభి
మానములు మొలకెత్తవలెనోయ్!

# జన్మభూమి

– "రాయప్రోలు"

ఏ దేశమేగినా, ఎందు కాలిడిన
ఏ పీఠమెక్కినా, ఎవ్వ రేమనిన
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము.

ఏ పూర్వపుణ్యమో, ఏ యోగ బలమో
జనియించినాడ వీ స్వర్గ ఖండమున
ఏ మంచి పూవులన్ ప్రేమించినావో
నిను మోచె నీ తల్లి కనకగర్భమున

లేదురా ఇటువంటి భూదేవి యెందు
లేదురా మనవంటి పౌరు లింకెందు.
సూర్యుని వెలుతురుల్ సోకునందాక
ఓడల జెండాలు ఆడునందాక.

అందాక గల ఈ యనంత భూతలిని
మనభూమివంటి చల్లని తల్లిలేదు.
పాడరా నీ తెల్గు బాలగీతములు
పాడరా నీ వీర భావభారతము.

తమ తపస్సులు ఋషుల్ ధారపోయంగ
శౌర్యహారము రాజచంద్రు లర్పింప
భావ సూత్రము కవిప్రభువు లల్లంగ
రాగ దుగ్ధము భక్తరత్నముల్ పిదుక

దిక్కుల కెగదన్ను తేజమ్ము వెలుగ
రాళ్ళ తేనియలూరు రాగాలు సాగ
జగముల నూగించు మగతనంబెగయ
సౌందర్యమెగ బోయు సాహిత్యమలర.

వెలిగిన దీ దివ్య విశ్వంబు పుత్ర!
దీవించె నీ పుణ్యదేశంబు పుత్ర!
పొలముల రత్నాలు మొలిచెరా యిచట
వార్థిలో ముత్యాలు పండెరా యిచట.

పృథ్విని దివ్యౌషధుల్ పిదికెరా మనకు
కానల కస్తూరి కాచెరా మనకు
అవమాన మేలరా! అనుమాన మేల ?
భారతీయుడనంచు భక్తితో పాడ!
పొగడరా నీతల్లి భూమి భారతిని
నిలుపరా నీజాతి నిండు గర్వంబు.

# తమ్ముడా! - చెల్లెలా!

- "రాయప్రోలు"

శ్రీలు పొంగిన జీవగడ్డయి
పాలుపాఱిన భాగ్యసీమయి
వ్రాలినది యీ భరతఖండము
భక్తిపాడర! తమ్ముడా!

వేదశాఖలు పెరిగె నిచ్చట
ఆదికావ్యంబందె నిచ్చట
బాదరాయణ పరమ ఋషులకు
పాదు సుమ్మిది చెల్లెలా!

విపిన బంధుర వృక్షవాటిక
ఉపనిషన్మధు వొలికె నిచ్చట
విపుల తత్త్వము విస్తరించిన
విమల తలమిదె తమ్ముడా!

సూత్ర యుగముల శుద్ధవాసన
క్షాత్రయుగముల శౌర్యచండిమ
చిత్ర దాస్యముచే చరిత్రల
చెఱిగిపోయెనె చెల్లెలా!

మేలి కిన్నెర మేళవించీ
రాలు కరగగ రాగ మెత్తీ
పాల తీయని బాల భారత
పదము పాడర తమ్ముడా!

నవరసమ్ములు నాట్యమాడగ
చివుర పలుకులు చెవుల విందుగ
కవిత లల్లిన కాంత హృదయుల
గారవింపవె చెల్లెలా!

దేశగర్వము దీప్తిచెందగ
దేశ చరితము తేజరిల్లగ
దేశ మరసిన ధీరపురుషుల
తెలిసి పాడర తమ్ముడా!

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1879](http://kinige.com/kbook.php?id=1879)**

* * *